# గ్రామ్యాలో సమ్యా

కంభంపాటి సుబ్రహ్మణ్యం

రత్నగర్భ దేశంలో...

అన్నపూర్ణ రాష్ట్రంలో...

అదో అనామతు ఊరు.. వల్ల కాడులా ఉందిప్పుడు ...కాకాపోతే.... చిన్న వ్యత్యాసం వల్లకాట్లో జనసం చారం ఉండదు. కాని ఆఊళ్ళోమాత్రం చస్తూ బతుకుతున్న వాళ్ళతో. బతుకుతూ చస్తున్నవాళ్ళతో కళ కళ లాడుతుంటుంది....

ఆవూరు పచ్చని పంట పొలాలతో పిల్లకాలువలతో కళ కళ ..గల గల లాడుతుండేది ఒకప్పుడు. కరువు... దరిద్రం, అతివృష్టి, అనావృష్టులతో విల విల లాడుతోందిప్పుడు...

'గ్రామాలు. దేశానికి జీవగర్రలు' అని మహాత్ముడన్నట్టుగుర్తు.. అందుకనే....ఆవూళ్ళో అంతా. చదువుకున్నవాళ్ళు... చదువుకోని వాళ్ళు.... వ్యవసాయాన్నే నమ్ముకొని.. ఉపవాసాలకి అలవాటుపడిపోయారు.

కరువు కరువు .. కరువు ...

అయిదు సంవత్సరాల కోమాటు. లక్షన్నొస్తాయ్ .. ఆవూరికి ప్రతి సంవత్సరం అతివృష్టో అనావృష్టో క్రమం తప్పకుండా వస్తూనే ఉన్నాయ్

మనుషులకి తిండి, పశువులకి గడ్డి లేదు ...పశువులనమ్మితే కొనేవాళ్ళున్నారు, అవి పాలివ్వక పోయినా కసీసం మనిషికి ఆహారంగా నన్నా పనికొస్తయ్ కాని. మనిషి నమ్మితే కొనే పీరిబాహాలు లేరప్పుడు

అందుకే. ఆవూళ్ళో అందరు పశువుల్నమ్మేశారు. పసిపిల్లల్లా పెంచుకున్న గిత్తలు పసిపిల్లల్ని పెంచటానికి పనికొచ్చే పాలిచ్చే ఆవులు గేదెలు అన్ని సాముహికంగా కబేళాలకి చేరిపోయినయ్.

కరువు పరిస్థితి గురించి వార్తాపత్రికల్లో వేడి వాడి వార్తలు. అసెంబ్లీలో ప్రతిపక్షసభ్యుల ఆందోళనలు, వాకౌట్లు ఆనవాయితీ ప్రకారం. ప్రభుత్వం హామీలు. కరువు పరిస్థితిని అంచనా



పెయ్యటానికి కమిటీలు .... మంత్రి వర్యుల పర్యటనలు.... ప్రజల కన్నీళ్ళు బదులుగా నాయకుల (మొసలి) కన్నీళ్ళు

"ఎన్నికోట్లయినా (తొడుక్కునేందుకా!) వెనకాడేది లేదు ...కరువు ప్రాంతంగా ప్రకటించిన ప్రాంతప్రజల్ని ఆదుకోవటానికి కావాలంటే కేంద్రం నించి కూడా డబ్బు తెప్పిస్తాం. అన్ని రకాల సహాయాలు అందిస్తాం" ... పెద్దమంత్రి ప్రకటన ... మంత్రివర్గ సమావేశం ...

- "యుద్ధ ప్రాతిపదికమీద కరువునేల కొన్న ప్రాంతాన్ని ఆదుకోవాలి" ముక్త కంఠంతో నినాదం

"పాతఋణాలు మాఫు చేస్తేనో" ఒక మంత్రిగారి సలహా .

"దగ్గర్లో ఎలక్షన్లు లేవు....కనుక ఋణాల మాఫుపథకం.....యుద్ధ ప్రాతిపదిక లిస్ట్‌నించి తీసెయ్యాలి " మరో తెలివిగల మంత్రి సలహా

"పనిలోపని .. కుటుంబ నియంత్రణ గురించికూడా ప్రచారం చేస్తే " ఆశాఖ మంత్రిగారి గోడు . ప్రభుత్వం అతివిశాల హృదయంతో ప్రజల్ని ఆదుకోవడానికి నడుం కట్టింది ఆహార సంస్థ గోదాముల్లో ముక్కిపోయిన 'అమెరికా' బియ్యాన్ని.....ఉదారంగా ఇంటికి అరకిలో వంతున పంచింది....దేశానికి రైతు వెన్నెముక . రైతుకు నారు నీరు....అనే రెండు వెన్నెముకలు అందుకే ప్రభుత్వం ... మేలుజాతిని నాశిరకం విత్తనాల్ని అరువుగా రైతులకు పంచింది ...

బా వు లు త వ్వ కో డా ని కి అతి ఉదారంగా ఋణాలివ్వమని బాంకులకు ఆదేశాలు ...ప్రభుత్వం ఇంతఅనాయాచితంగా సహాయం చేసినందుకు.. షాక్‌తో గుండె ఆగి కొంతమంది చనిపోయారు ...బాంకువారు ఇచ్చే ఋణాల మొత్తం ఏంచెయ్యాలా అని విపరీతంగా ఆ లో చిం చి .. కొంతమంది హైదరాబాదులోని ఎర్రగడ్డ ఆస్పత్రిలోను మరికొంతమంది విశాఖపట్నం ఆస్పత్రిలోను చేరిపోయారు ఇంకా బతికున్న మొండి ప్రాణులకి అన్ని రకాల సహాయాలు అందాయి..

నారు పొయ్యాలంటే నీరుకావాలి.... నీరు కావాలంటే బావి తవ్వాలి....బావి తవ్వాలంటే .... బాంకువారు ఋణాలివ్వాలి బాంకుఋణం సంపాదించాలంటే .. ? సమితి ఆఫీసులో అధికార్లు, ఉద్యోగులు . బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసులో అధికార్లు ...ఉద్యోగులు... మనచే ఎన్నికచేయబడ్డ నాయకులు.... వీళ్ళంతా పరమపద సోపానపటంలో పాములా . ? నిచ్చెనలా .. ? రైతురక్తం చమట రూపందాల్చి . చమట బాంకు ఋణ రూపం దాల్చింది ...

బాంకువారిచేతులు అధికారులచేతులు ప్రజలకొరకు .. ప్రజలచేత ఎన్నుకో బడిన నాయకులచేతులు తడిసి.... చిక్కిపోయి . కొంతభాగం మాత్రం ... బాంకు ఋణం రూపంలో రైతు చేతికి దక్కింది ...

ఇక బావి ఎలా ... ఎక్కడ తవ్వాలి? రైతు సమస్య

"ఎక్కడన్నా తవ్వుకో ... ఎలా అన్నా తవ్వుకో నీ పొలంలో బావి తవ్వేసినట్లు పెద్ద పెద్ద పైపుల ద్వారా పైకి నీరు చిమ్ముతున్నట్టు సర్టిఫికెట్ ఇచ్చేస్తాం.... ఇక ఆ నీళ్ళతో నీ పొలం తడుపుకుంటావో. నీ బతుకు నందన వనం చేసుకుంటావో నీ ఇష్టం .. . . ముందు మాత్రం మా చెయ్యి తడుపు" . నిష్కర్షగా చెప్పేశారు ఇంజనీర్లు

ఇలా అందరి చేతులు తడుపుకుంటూ పోయిన రైతు చేతుల్లో .... చేసిన అప్పును తలుచుకుంటు అరచేతిలో చమటలుపోసి.... తడిసిపోయిన కొద్ది నోట్లు మాత్రం మిగిలినయ్....


ఈ కాస్త డబ్బుతో ఏం చెయ్యాలో తోచక కొట్టుకుంటున్న రైతులకు అప్పు బాపతు మొదటి ఇన్‌స్టాల్‌మెంటు తీర్చమని బాంకువారి తాఖీదు అందింది . అలా ఆ మిగిలిన డబ్బు కాస్తా బాంకువారికీ జమకట్టేసి ... ఋణం తీసుకునేటప్పుడు వేలి ముద్రలు వేసిన బొటనవేలికి అంటిన రంగుపోగొట్టుకునే ప్రయత్నంలో ఉన్నారు ఆ ప్రాంత రైతులంతా . .....

సరిగ్గా ఆ సమయానికే . ఆ శాఖ మంత్రిగారు.... . పత్రికా విలేఖరుల సమావేశం ఏర్పాటుచేసి ... తమ ప్రభుత్వం రైతుల్ని సమయానికి ఆదుకున్న పథకాలన్ని వివరించి.... ఆ ప్రాంతాన్ని సందర్శించటానికి బయలుదేరారు.

రైతుల గుండెల్లో రాయి పడ్డయ్ ఇప్పుడా మంత్రిగారు తమ పొలాల్ని ... బావుల్ని తనిఖి చేస్తే...

"ఆందోళన చెందాల్సిన అవసరం లేదు . . మనందరికి బావులున్నట్టు మన దగ్గర సర్టిఫికెట్లున్నయ్ ... కాబట్టి . ఆ బావుల్ని దొంగలెత్తుకు పోయారని పోలీసు రిపోర్టిద్దాం . పదండి" ఒక చదువుకున్న రైతు ముందడుగు వేశాడు ...

మంత్రిగారు మంది, మార్బలంతో పొలాల తనిఖీ కొచ్చారు . ఆ వూళ్ళో రైతులందర్ని పేరు పేరునా పలకరించారు . పనిలో పనిగా.... "మళ్ళీ ఎలక్షన్లొచ్చినప్పుడు తనని గుర్తుంచుకో మన్నాడు" .... కాని.. కాని... బావుల్ని దొంగలెత్తుకుపోయారనే సరికి కంగు తిన్నారు.... పంచాయతీ ఎలక్షన్లప్పుడు వార్డు మెంబర్లనీ ....మునిసిపాలిటీ ఎలక్షన్లప్పుడు కౌన్సిలర్లని ఎత్తుకుపోవడం



విన్నాడు గాని ...ఇలా బావుల్ని దొంగ లెత్తుకు పోవడం వింతగా అని పించి ...వెంటనే పోలీస్‌స్టేషన్ కెళ్ళి వాకబుచేశాడు .యస్. ఐ గారు డీసి ప్లెయిన్‌డ్‌గా సెల్యూట్‌చేసి . ఫోర్ నాట్ వన్ .........ఫోర్ నాట్ టు తెప్పించిన ఎఫ్. ఐ. ఆర్. చూపించాడు..."పాత కె. డి గాళ్ళని చాలా మందిని బొక్కలో పెట్టే" శానన్నాడు.... .. "ఇంకా కొద్ది మంది దొరకలేదు . . వాళ్లు కూడా దొరికాక కేసు సైనలైజ్ చేస్తానన్నాడు..

మంత్రిగారి పరిస్థితి అగమ్య గోచ రంగా తయారైంది ... ...కాస్త మెద డున్న పెద్ద మంత్రిగారికి పరిస్థితి వివ రించడానికి రాజధానికి తిరిగొచ్చాడు....

అసెంబ్లీలో .. .. అపోజిషన్ వాళ్లు ఈ బావులు దొంగలెత్తుకుపోయిన ఉదం తాన్ని ఆసరాగా తీసుకొని....రూలింగ్ పార్టీ వాళ్ళని చాకిరేవు పెట్టేశారు ...

వెంటనే ఆశాఖ మంత్రిగారు ఓ.ఐ. ఎ,యస్ ఆఫీసరుతో ఏక సభ్య కమీ షన్ నియమించారు విచారణకు అపో జిషన్‌వారు ...... సభాసంఘాన్ని కూడా నియమించాలని పట్టుబట్టారు. ...పెద్ద మంత్రిగారు దానిక్కూడా ఒప్పుకు న్నారు.

ఆ తర్వాత సభా సంఘం వారు ఆ గ్రామాన్ని సందర్శించి.......ఎవరెవరు ఎంతెంత మేశారో తెలుసుకొని........ న్యాయంగా తమకి రావాల్సిన వాటాలు తెచ్చేసుకున్నారు.

ఆ తర్వాతెప్పుడూ ......ఆపోజిషన్ వారు...అసెంబ్లీలో ఆవూసెత్తలేదు . .

ఐ ఎ. యస్. ఆఫీసరుగారు.......కొన్ని అవకతవకలు జరిగినట్టు అంగీ కరిస్తూ... "అందుకు బాధ్యులైన ఆఫీ సర్లని.....ఉద్యోగులను.....శిక్షగా..... మరో వూరు ట్రాన్స్‌ఫర్ చేస్తే సరిపో తుంది"...అని తన నివేదిక సమర్పిం చారు.

మళ్లీ యుద్ధ ప్రాతిపదికమీద........ రైతుల్ని ఆదుకోవడానికి.........ఆ అధి కార్లు ఉద్యోగులు....మరోవూరు తరలి వెళ్ళారు........ ★